www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శనివారం | 12 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610



మెతుకు సీమ పాఠకులకు, ప్రకటనకర్తలకు ప్రజలకు
**దసరా పండుగ శుభాకాంక్షలు**

**సెలవు**

పండగ సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు.కావున రేపటి సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం

## పార్టీ కార్యాలయాలు కట్టుకొని


# విద్యను విస్మరించారు

## 5 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు

### పేదలకు విద్యను దూరం చేసేందుకే ఈ కుట్ర

- వారికీ నాణ్యమైన విద్యను అందించాలన్నదే మా లక్ష్యం
- లక్షల కోట్ల అప్పులు చేసిన ... టీచర్ల నియామక చేపట్టాలె
- పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు విస్మరించారు






హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : తండాలు, మారుమూల పల్లెలు, బస్తీల్లో నివసించే నిరుపేదలకు మంచి వైద్యం, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఒక ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.నిరుపేదలను విద్యకు దూరం చేయకూడదన్న ఆలోచనతో చాలా మంది మేధావులు, సామాజిక తత్వవేత్తలతో చర్చించిన మీదట యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. దసరా పండుగ శుభ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గ్‌లో ఇంటిగ్రేటెడెట్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదిక నుంచి మాట్లాడుతూ ఆ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వేర్వేరు చోట్ల విద్యా బోధన వల్ల ఈ వ్యవస్థ మమ్మల్ని దూరం పెడుతుందన్న భావన విద్యార్థుల్లో కలిగే ప్రమాదం ఉంది. అలాంటి భావన సమాజానికి, దేశానికి మంచిది కాదు. అందుకే పాతిక ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అందరూ కలిసిమెలిసి ఒక సోదర భావంతో చదువుకుని రాణించాలన్న సంకల్పంతో మిగతా 2 లో..

## కూల్చివేతలు అంత ఈజీ కాదన్న - కిషన్ రెడ్డి

- మూసీ రిటర్నింగ్ వాల్‌ను నిర్మించి కూడా సుందరీకరణ చేయవచ్చని వెల్లడి
- రేస్ కోర్స్ అమ్మి మరీ సుందరీకరణ పనులు అవసరం లేదన్న కేంద్రమంత్రి


2

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను నియమించిన తెలంగాణ ప్రభుత్వం

- హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించిన ప్రభుత్వం
- 60 రోజుల్లో నివేదికను సమర్పించాలని ఆదేశం
- ఎస్సీ వెనుకబాటుతనాన్ని ఉపకులాల వారీగా అధ్యయనం చేయనున్న కమిషన్

2

## ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం జీవో

- గ్రామస్థాయిలో చైర్మన్‌గా సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి
- మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్‌గా కౌన్సిలర్ లేదా కార్పోరేటర్
- కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్


2

## టాటా ట్రస్ట్ చైర్మన్‌గా రతన్ టాటా

### సోదరుడు నోయెల్ టాటా నియామకం

- గ్రామస్థాయిలో చైర్మన్‌గా సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి
- మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్‌గా కౌన్సిలర్ లేదా కార్పోరేటర్
- కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్


2

## పార్టీ కార్యాలయాలు కట్టుకొని విద్యను విస్మరించారు

మొదటిపేజీ తరువాయి నిర్మిస్తున్నాం.నిరుపేదలకు అన్ని రకాలైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఒక్కోచోట 120 నుంచి 150 కోట్ల రూపాయల వ్యయంతో ఈ క్యాంపస్‌లకు శంకుస్థాపన చేస్తున్నాం. ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌లో దాదాపు 2500 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుని, భవిష్యత్తులో వారంతా ఉన్నతస్థాయికి ఎదగాలని, తద్వారా వారు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం.నిరుపేదలను విద్యకు దూరం చేస్తే ఈ దేశ సంపదకే తీవ్ర నష్టం చేసిన వారమవుతాం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో దాదాపు 5 వేల పాఠశాలలు మూసివేయబడ్డాయి. తద్వారా ముఖ్యంగా దళితులు, గిరిజనులు విద్యకు దూరమయ్యే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి.పేదల కోసం పనిచేసే అధికారులను తప్పనిసరిగా ప్రభుత్వం, ప్రజలు ఎప్పుడూ అభినందిస్తారు. విద్యా ప్రమాణాలను పెంచాలన్న లక్ష్యంతోనే సుదీర్ఘ కాలంగా ప్రమోషన్లు లేక ఆందోళనకు గురవుతున్న సందర్భంలో రాష్ట్రంలో 21 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు కల్పించడమే కాకుండా ఎక్కడా వివాదాలకు తావులేకుండా 34 వేల మంది టీచర్లను బదిలీలు చేశాం.ఈ శంకుస్థాపన కార్యక్రమలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు."భగవంతుడు ప్రజలకు సుఖశాంతులు కలిగించాలి. పాడిపంటలు ఇవ్వాలని, పిల్లలకు మంచి చదువులు, ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

## కూల్చివేతలు అంత ఈజీ కాదన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో పేదల ఇళ్ల కూల్చివేత సరికాదన్నారు. ఇక్కడి పేదలకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇక్కడ నివసించే ప్రజలు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టుకొని ఇళ్లను కొనుక్కున్నారని తెలిపారు. అలాంటి వాటిని కూల్చడమేమిటన్నారు.మూసీ రిటర్నింగ్ వాల్‌ను నిర్మించి కూడా సుందరీకరణ చేయవచ్చన్నారు. అన్ని డ్రైనేజీలు మూసీలోనే కలుస్తాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందన్నారు. తక్కువ ఖర్చుతోనే కేంద్ర ప్రభుత్వం గంగానదిని శుభ్రం చేస్తోందని కిషన్ రెడ్డి వెల్లడించారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు అవసరం లేదన్నారు. రేస్ కోర్స్ స్థలాన్ని అమ్మి మరీ సుందరీకరణ పనులు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎలాంటి ప్లాన్ లేకుండా హైడ్రా పేరుతో కూల్చివేతలు సరికాదన్నారు. ముఖ్యమంత్రి దూకుడుగా వ్యవహరిస్తామంటే కుదరదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలను బెదిరింపులకు, భయాందోళనకు గురి చేసిందన్నారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అన్నారు. హైడ్రా బాధితులు ఆందోళన చెందవద్దన్నారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను నియమించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించింది. 60 రోజుల్లో ఎస్సీ వర్గీకరణపై నివేదికను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్సీల వెనుకబాటుతనాన్ని ఉపకులాల వారీగా ఈ ఏకసభ్య కమిషన్ అధ్యయనం చేయనుంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. పలు పర్యాయాలు సమావేశమైన ఈ కమిటీ... ఎస్సీ రిజర్వ్‌డ్ కులాల వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు ఏకసభ్య జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం షమీమ్ అక్తర్‌ను నియమించింది.

## ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం నాడు జీవో జారీ చేసింది. గ్రామస్థాయిలో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి, మున్సిపాలిటీ స్థాయిలో కౌన్సిలర్ లేదా కార్పోరేటర్ ఛైర్మన్‌గా కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఇద్దరు డ్వాక్రా గ్రూపు సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారని పేర్కొంది. ఈ కమిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగనుంది. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి.కమిటీల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

## తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందన్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి శమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారమని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, అలాయ్ బలాయ్ తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం పరిఢవిల్లుతుందన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకేచోట చేరి సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమీపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ ఇస్తారని, పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారని గుర్తు చేశారు. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని తెలిపారు. తెలంగాణకు నిత్య విజయాలు కలగాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు.

## టాటా ట్రస్ట్ చైర్మన్‌గా రతన్ టాటా సోదరుడు నోయెల్ టాటా నియామకం

హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : రతన్ టాటా మరణం తర్వాత టాటా గ్రూపు నిర్వహణకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. టాటా ట్రస్ట్‌ల చైర్మన్‌గా రతన్ టాటా పిన సోదరుడు నోయల్ టాటా నియమితులయ్యారు. ఈ మేరకు ముంబైలో ఇవాళ (శుక్రవారం) జరిగిన బోర్డు సమావేశంలో కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. నోయెల్ టాటా ప్రస్తుతం టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గా ఉన్నారు. నోయెల్ టాటా 2000 ఆరంభంలో టాటా గ్రూపులో అడుగుపెట్టారు. ఆ నాటి నుంచి టాటా గ్రూప్ పురోగమనంలో ఆయన కూడా కీలక వ్యక్తిగా కృషి చేస్తున్నారు. సర్ రతన్ టాటా ట్రస్ట్, దొరాబ్జీ టాటా ట్రస్ట్‌ల సమావేశం అనంతరం ఇవాళ ఆయనను ఛైర్మన్‌గా ఎంపిక చేశారు.కాగా దివంగత రతన్ టాటా 1937లో సాంప్రదాయ పార్సీ కుటుంబంలో జన్మించారు. అయితే ఆయన 10వ ఏట తల్లిదండ్రులు నావల్ టాటా - సూనీ టాటా విడాకులు తీసుకున్నారు. దీంతో రతన్ టాటా తన అమ్మమ్మ వద్ద పెరిగాయి. తండ్రి రెండవ పెళ్లి చేసుకున్నారు. నోయెల్ టాటా తల్లి సిమోన్ టాటాయే రతన్ టాటాకు సవతి తల్లి. ఆమె ఒక ఫ్రెంచ్-స్విస్ కాథలిక్. ప్రస్తుతం ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఆమె ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఇక రతన్ టాటా తమ్ముడు జిమ్మీ వ్యాపారంలో అడుగుపెట్టలేదు. దక్షిణ ముంబైలోని కొలాబాలో నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతున్నారు. కేవలం రెండు బెడ్‌రూమ్‌లు ఉన్న అపార్ట్‌మెంట్‌లో ఆయన నివసిస్తున్నారు.కాగా టాటా సన్స్ ట్రస్ట్ కింద మొత్తం 14 ట్రస్ట్‌లు ఉన్నాయి. అయితే టాటా సన్స్ యాజమాన్యంలో ఎక్కువ భాగాన్ని సర్ రతన్ టాటా ట్రస్ట్, దొరాబ్జీ టాటా ట్రస్ట్‌లే నిర్వహిస్తుంటాయి. ఈ రెండు ట్రస్టులు ఉమ్మడిగా 50 శాతానికి పైగా యాజమాన్యాన్ని కలిగివున్నాయి. టాటా ట్రస్ట్‌లో ప్రస్తుతం వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్, మెహ్లి మిస్త్రీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు.

## రెజ్లింగ్ అభివృద్ధికి కృషి చేయండి - కోచ్ జైపాల్



హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : కామారెడ్డి జిల్లాలో రెజ్లింగ్ అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రెజ్లింగ్ అకాడమీ కోచ్ మూడ్ జైపాల్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిని కోరారు. ఈ మేరకు శుక్రవారం జైపాల్ సబ్ కలెక్టర్ ను ఆమె కార్యాలయంలో హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ప్రతిభావంతులైన రెజ్లర్లకు కొదవలేదని వారికి సరైన సదుపాయాలు శిక్షణ లభిస్తే ఉన్నత స్థితికి ఎదుగుతారని తెలిపారు. గత కొన్నేళ్లుగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రెజ్లింగ్ అకాడమీలో కామారెడ్డి ప్రాంతం నుండి ఎక్కువమంది శిక్షణ పొందుతున్నట్లు వివరించారు. జిల్లాలో రెజ్లింగ్ మౌళిక సదుపాయాలు కల్పించవలసిందిగా సబ్ కలెక్టర్ ను కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు.

## ఏపీకి నిధులు.. తెలంగాణకు గుండు సున్నా - కేంద్రంపై హరీశ్ ఫైర్



హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మరోసారి గుండు సున్నా ఇచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాల కోసం ఏపీకి కేంద్రం రూ. 100 కోట్ల నిధులు ఇచ్చిందని... తెలంగాణకు మాత్రం గుండు సున్నా ఇచ్చిందని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ ఘోరంగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు.రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా... తెలంగాణకు కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు వచ్చింది సున్నా అని... ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరయ్యాయని వ్యాఖ్యానించారు. లోక్‌సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని తాము జరగనిచ్చే వాళ్లం కాదని అన్నారు. మరోసారి తెలంగాణను పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. ఈ పక్షపాత ధోరణి ఎందుకని అడిగారు. ఇతర రాష్ట్రాలతో సమాన వాటాను తెలంగాణ డిమాండ్ చేస్తోందని చెప్పారు.

## మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారనే ప్రచారంపై స్పందించిన పీసీసీ చీఫ్



హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : నాగచైతన్య, సమంత, నాగార్జునపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తారనే ప్రచారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ నుంచి సురేఖను తప్పిస్తారని ప్రచారం సాగుతోందని, కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అక్కినేని నాగార్జున, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను సురేఖ వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. కాబట్టి ఆ వివాదం ఆ రోజే ముగిసిందని అన్నారు.గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ అంశంపై అధిష్ఠానం కూడా వివరణ కోరలేదన్నారు. నాగార్జున కుటుంబంపై మంత్రి ఉద్దేశపూర్వకంగా మాట్లాడలేదన్నారు. కేటీఆర్ కారణంగానే సురేఖ అలాంటి మాటలు మాట్లాడవలసి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఆమె అలా మాట్లాడి ఉండాల్సింది కాదన్నారు. ఈ అంశంలో నాగార్జున కూడా కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసు విచారణ అనంతరం కోర్టు ఏం చెబుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు.

## తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన



హైదరాబాద్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెలలో బంగాళాఖాతంలో రెండు తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వర్షపాతం నమోదయింది. ఈరోజు పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# యంగ్ ఇండియా - ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు స్థల పరిశీలన

## - అందోల్, నారాయణ్ ఖేడ్ నియోజక వర్గాలలో నిర్మాణం



పుల్కల్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం పుల్కల్ మండలం, బస్వాపూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. మొదటి దశలో 28. నియోజక వర్గాల లో చేపట్టనున్న ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలల్లో సంగారెడ్డి జిల్లా అందోల్, నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలలో ఏర్పాటు కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ స్కూళ్ల నిర్మాణాలను రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాల శంఖుస్థాపన పనులను ప్రారంభిచాలని రోడ్డు.మరియు. భవనాల అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులందరినీ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ కలెక్టర్ మనోజ్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# ఐతా అడ్వైజర్ గా ఏకే. సంతోష్ రావు నియామకం



మెదక్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : ఆస్ట్రేలియా ఇండియా ట్రేడ్ అసోసియేషన్(ఐతా)అడ్వైజర్ గా సౌత్ ఇండియా నుంచి ఏకే. సంతోష్ రావు నియామకం అయ్యారు.ఈ మేరకు అసోసియేషన్ చైర్మన్ ఆశీష్ కట్టా నియామకపు ఉత్తర్వులు జారిచేశారు.మెదక్ జిల్లా చిన్న శంకరంపే మండలం గవ్వల పల్లి గ్రామానికి చెందిన డిసిఎంఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రెండో కుమారుడు ఏకే. సంతోష్ రావు ఉన్నత చదువులు చదివి ఆస్ట్రేలియా దేశంలోని క్విన్స్ ల్యాండ్ రాష్ట్రంలోని బ్రిస్ బెన్ సిటిలో స్థిరపడి వ్యాపారం చేస్తున్నారు.ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ సౌత్ ఇండియా, ఆస్ట్రేలియా లో వ్యాపార అవకాశాలపై మార్గ నిర్దేశం చేస్తానని తెలిపారు.దక్షిణ భారత దేశం, ఆస్ట్రేలియా ల మధ్య వ్యాపార సంబంధాలపై సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ,ప్రయివేట్ రంగ వాటాదారులతో పరస్పర చర్చ జరిగేలా చూస్తామన్నారు.సంతోష్ రావు నియామకం పట్ల మెదక్ జిల్లా వ్యాపార వాణిజ్య సంఘాల నేతలు, మేధావులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

# సింగూర్ లో దుర్గా భవాని మాత వద్ద అన్నదాన కార్యక్రమం




పుల్కల్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : పుల్కల్ మండలం లోని సింగూర్ గ్రామంలో జై దుర్గ భవాని యివసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జై దుర్గాభవని యువసేన్ సభ్యులు మాట్లాడాతూ సింగూర్ గ్రామాల్లో ప్రతి సంవత్సరం దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన దుర్గా భవాని మాతకు ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు ఆదిదంపతులచే నిర్వహించమని అని అన్నారు. దుర్గా భవాని మండపాల ముందు తీర్థ ప్రసాదాలు పలు రకాల కూరగాయలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు మహిళలు పురుషులు అనే తేడా లేకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు దుర్గామాత మండపం వద్దకు వచ్చి దుర్గామాత అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రతి ఒక్కరూ తీర్థ ప్రసాదాలతో పాటు తమ కడుపునిండా భోజనం చేసి వెళ్లాలని ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు చేయడం ద్వారా పలు రకాల రోగాలు దూరం అవుతాయని గ్రామస్తుల నమ్మకం. కాబట్టి దుర్గా భవాని మాతను నిలబెట్టుకున్న ప్రతి గ్రామంలో ప్రతి మండపం వద్ద తమ గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు ప్రతి ఒక్కరూ పొందాలని గ్రామాల దుర్గా భవాని సభ్యులు తెలిపారు ఇలాంటి అన్నదాన కార్యక్రమంలో అధిగ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని పలు గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఇందులో ఎలాంటి కుల మతాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆయా గ్రామాల్లో ఉన్న పురుషులతో సమానంగా మన ఇంటి ఆడపడుచులు అంతా కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడున్న తీర్థ ప్రసాదాలతో పాటు అన్న సంతర్పణను ప్రతి ఒక్కరూ తమ తమ కడుపునిండా భోజనం చేసి తమ గ్రామంలో వెలసిన దుర్గ భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తాము ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయా గ్రామాల ప్రజలు మొక్కుకున్నారు. ఇకముందు కూడా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

---

# దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



కల్హేర్,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) :కల్హేర్ మండలం మార్డి గ్రామంలో భక్తిశ్రద్ధలతో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గ మాత విగ్రహం వద్ద గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు మండల తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ సార్, వెకంటేష్, దుర్గామాత స్వాములు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు ఉన్నారు.

# భేల్ పరిశ్రమలో ఆయుధ పూజలు

## - పాల్గొన్న పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబి రాజా



రామచంద్రాపురం,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమలో శుక్రవారం ఘనంగా ఆయుధ పూజలు జరుపుకున్నారు. బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే బి రాజా ఆయుధ పూజలో పాల్గొన్నారు. టౌన్షిప్ ఎస్టేట్ కార్యాలయంలో ఆయుధ పూజలు నిర్వహించి అనంతరం జనరల్ ఆసుపత్రి, పీ అండ్ ఎస్ డి, ఈడి బిల్డింగ్, హెచ్ఆర్ సీ అండ్ పిఆర్ తో పాటు పరిశ్రమలో ఉన్న కార్మికులు ఏర్పాటు చేసుకున్న అన్ని విభాగాలను ఈడి సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడి కార్మికులకు, కార్మికుల కుటుంబాల సభ్యులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ జిఎం హెచ్ఆర్ శ్రీనివాసరావు, ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

---

# నంది కంది లో అంగరంగ వైభావంగా బతుకమ్మ సంబరాలు



సదాశివపేట,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో మాజీ సర్పంచ్ కుందేన రాజు ఆధ్వర్యంలో బతుకమ్మ పాటలు ఆడబిడ్డల ఆటలతో ఎటుచూసిన సందడిగా కనుల విందుగా ఏర్పడింది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉదయం నుంచే ప్రతి ఇంట్లో మహిళలు యువతులు బతుకమ్మను తయారు చేశారు. తీరొక పూలతో బతుకమ్మలను పేర్చారు, అనంతరం పసుపు కుంకుమలతో తయారుచేసిన గౌరమ్మను పూజించారు. మహిళలు వారి వారి ఇంటి ముందు బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆడారు. అనంతరం గ్రామం తరపున మహిళలు, స్త్రీలు బతుకమ్మలన్నింటిని ఒక దగ్గర పేర్చి భారీగా యువతులు, మహిళలు కోలాటాలతో,బతుకమ్మ డీజే పాటల డాన్సులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం జరిగింది. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మను నంది కంది చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సునీల్, మాజీ ఎంపిటిసి సునీత సుధాకర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు మెంబర్లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు, యువకులు భారీగా పాల్గొన్నారు.

---

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను కలిసిన నీలం మధు ముదిరాజ్

- బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించాలని ఆదేశాలిచ్చిన సీఎం ధన్యవాదాలు తెలిపిన నీలం..
- సీఎం కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నీలం.



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిశారు, ఈ సందర్భంగా పూల మొక్క అందించి సీఎం కు దసరా మరియు బీసీ కులగణన అమలుపై శుభాకాంక్షలు తెలిపారు. బీసీ ల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయం పట్ల నీలం మధు హర్షం వ్యక్తం చేశారు, బీసీ లకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ సామాజిక న్యాయం దిశగా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.బీసీ కులగణన తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపాలన కొనసాగిస్తు అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నీలం మధు కు ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పథకాలను ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సైనికుడి లా కృషి చేసి పార్టీ బలోపేతానికీ కృషి చేస్తానని నీలం మధు తెలిపారు.

---

# పటాన్ చెరులో యువ వ్యక్తి అదృశ్యం



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్ చెరులోని జే.పి కాలనీలో రహదారి నెంబర్-3 లో నివాసముండే కుల్చల వంశీ వయస్సు 21 సంవత్సరాలు...పటాన్ చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదృశ్యం అయిన వంశీ తన తల్లిదండ్రులతో కార్లో 06.10.2024 రోజున బయటకు వెళు ్తన్నానని చెప్పాడు.అదే రోజు వంశీ తల్లిదండ్రులు తన యొక్క చరవాణి నెంబర్ 8341426592 కు కాల్ స్విచ్ ఆఫ్ వస్తుందని పటాన్ చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు స్వీకరించిన పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని...అలాగే పై ఫోటోలో కనిపించే వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో క్రింది నెంబర్లను సంప్రదించ గలరని మీడియాతో పటాన్ పోలీస్ లు చెరు తెలిపారు. 8712656724,8712581473,8712656756.





మిత్రులకు శ్రేయోభిలాషులకు మరియు బంధుమిత్రులకు
సంగారెడ్డి జిల్లా ప్రజలకు అధికారులకు, అనాధికారులకు
దసరా పండగ శుభాకాంక్షలు
With Best compliment from... Best family sangareddy.


ఈ విజయదశమి మీ జీవితంలో చెడును నశింపజేసి,మంచి మార్గంలో
ముందుకు సాగటానికి ఆ దుర్గామ్మ ఆశీస్సులు లభించాలని కోరుకుంటూ
శ్రీ సాయి లక్ష్మీ ఫైనాన్స్ వారి
విజయదశమి శుభాకాంక్షలు
ఇట్లు
మేనేజింగ్ పార్ట్నర్
కోనేరు శ్రీనివాస్
సెల్ నెంబర్: 9849140388
(ఇంటి నంబర్ 4- 8- 38/3/1/1 బైపాస్ రోడ్ మంజీర నగర్ సంగారెడ్డి - 502001)


CHARAN CONCEPTS
9652497483
ఇంద్రకరణ్ గ్రామ ప్రజలకు
మీకు మీ కుటుంబసభ్యులకు
విజయదశమి
శుభాకాంక్షలు
పుర్ర మహిపాల్
భారత రాష్ట్ర సమితి నాయకుడు
BRS


PROP:- MALLESHAM
CELL:- 9951213555, 7995246336
MALLIKARJUNA BOREWELLS
COMPLETE BOREWELL DRILLING
WE UNDERTAKE DRILLING OF BOREWELLS FROM
6.5" ,RESIDENTAL ,INDUSTRIAL
& COMMERCIAL PURPOSE
3-71/1, NEAR WATER TANK INDRAKARAN VILLAGE, KANDI MANDAL ,SANGAREDDY DIST.
దసరా పండగ శుభాకాంక్షలు



మీకు మీ కుటుంబ సభ్యులకు
దసరా పండగ
శుభాకాంక్షలు
మీ... అరుణ వంశీధర్ గౌడ్
తాజా మాజీ సర్పంచ్











Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com